తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | శనివారం-07- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 12 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## ఈ పండుగ దైవభక్తి, త్యాగనిరతికి ప్రతీక



**ముస్లిం సోదరులకు సీఎం రేవంత్ బక్రీద్ శుభాకాంక్షలు**

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్తల అచంచలమైన దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సీఎం అభిప్రాయ పడ్డారు.

## తెలంగాణ సోయి లేని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోంది

- దాశరథి శత జయంతిని ప్రభుత్వం నిర్వహించకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తాం
- వానాకాలం వచ్చినా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయరా
- రేషన్ షాపుల్లో ప్రజలు పడుతోన్న వెతలను తీర్చాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణ మట్టిలో పుట్టిన మాణిక్యం, స్వాతంత్ర్య సమరయోధుడు దాశరథి గారిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ సోయి ఏమాత్రం లేని ప్రభుత్వం తెలంగాణ ను పాలిస్తుండటం విచారకరమన్నారు. శుక్రవారం దాశరథి ని నిర్బంధించిన ఖిల్లా రామాలయం ను ఆమె సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దాశరథి శత జయంతి సందర్భంగా ఆయన గొప్పతనాన్ని రేపటి తరాలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని తాను పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయినా దున్నపోతు మీద వానపడ్డట్టుగా ప్రభుత్వం తీరు ఉందన్నారు.

మిగతా 2లో..



## భారత్ లో 5 వేలు దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

దేశంలో క్రమంగా మహమ్మారి కరోనా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా ఇండియాలో కోవిడ్ కేసులు 5000 దాటాయి. గత 24 గంటల్లో కొత్తగా 500 కరోనా కేసులు, నాలుగు మరణాలు సంభవించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడిరచింది. దీంతో దేశవ్యాప్తంగా కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 5364కు చేరుకున్నాయి.అత్యధికంగా కేరళలో యాక్టివ్ కేసులు 1679కు చేరుకున్నాయి. తరువాత గుజరాత్ (615), పశ్చిమ బెంగాల్ (596), ఢల్లీ(592) ఉన్నాయి. గత 24 గంటల్లో కేరళలో రెండు మరణాలు సంభవించగా, కర్ణాటక, పంజాబ్‌లో ఒక్కొక్కరు మరణించారు. గత 24 గంటల్లో 764 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. కోవిడ్ కేసుల పెరుగుదల నేపథ్యంలో, ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.

# బీఆర్ఎస్ అంటే దయ్యాల రాష్ట్ర సమితి

### తుర్కపల్లిలో బీఆర్ఎస్‌పై విరుచుకుపడిన సీఎం రేవంత్

- పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన అన్యాయాలను ఎత్తిచూపించిన ముఖ్యమంత్రి
- ఇన్‌స్టాల్‌మెంట్ జీతాల దుస్థితిపై ఉద్యోగుల కుటుంబాలకు ప్రశ్న
- మూసీ నది ప్రక్షాళనపై బీజేపీ, బీఆర్ఎస్ ఆటంకాలను ఎత్తిచూపిన సీఎం

2లో..



## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్? సమావేశాలు

- ప్రతి 15 రోజులకు మంత్రివర్గ సమావేశం నిర్వహణకు సీఎం నిర్ణయం
- విధానపరమైన నిర్ణయాల్లో జాప్యం లేకుండా వేగవంతమైన పాలన లక్ష్యం
- ప్రతి నెల మొదటి, మూడవ శనివారాలకే కేబినెట్ భేటీలకు ఏర్పాట్లు

2లో..

## డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిన స్నేహబంధం

**14 శాతం పతనమైన టెస్లా షేర్లు.. మస్క్‌కు రూ.13 లక్షల కోట్ల నష్టం**

6లో..





## చీనాబ్ వంతెన, కత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించిన ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ సమక్షంలో రాష్ట్ర హోదా అంశాన్ని మరోసారి లేవనెత్తిన ఒమర్
- లెఫ్టినెంట్ గవర్నర్‌గా మనోజ్ సిన్హా ప్రమోషన్, సీఎం పదవి కోల్పోయిన తన స్థితిని పోల్చిన వ్యాఖ్యలు
- జమ్ముకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా వస్తుందనే ఆశాభావం వ్యక్తం
- రైల్వే అభివృద్ధి కార్యక్రమాల్లో మూడోసారి ప్రధానితో వేదిక పంచుకున్న ఒమర్

2లో..





## రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కమల్ హాసన్

చెన్నయ్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభ కు నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం తమిళనాడు సచివాలయంలో డీఎంకే అధ్యక్షుడు,

మిగతా 2లో..

## తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు

- హకీంపేట్ -కరీంనగర్ అదిలాబాద్
- 2025 -26వ సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక
- పోస్టర్ రిలీజ్ చేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, ఎండీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను నాలుగోవ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

మిగతా 6లో..



## అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

- అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన
- స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీలు
- స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హె చ్చరిక

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడిరచారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీ లు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన మేధోమథన సదస్సు ముగింపు సభలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు.

మిగతా 2లో..

## ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

- జీవనోపాధికి ఇబ్బంది లేకుండా
- పేదలు ఉన్న చోటే జి౦3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం
- గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాలలో ఒక కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. హైదరాబాద్ కు దూరంగా గతంలో 42 వేల ఇండ్లను నిర్మించగా సుమారు 19 వేల మంది మాత్రమే అక్కడికి వెళ్లారు. ఇటీవల క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన జరుపగా కేవలం 13 వేల మంది మాత్రమే ఆ నివాసాలలో ఉంటున్నట్లు తేలిందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పట్టణ ప్రాంతాలలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలోని మురికి వాడల్లో పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడిరచారు. ఇందులో భాగంగా తొలి విడతలో హైదరాబాద్‌లో 16 మురికివాడలను గుర్తించామని. అలాగే వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ కరీంనగర్ తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

మిగతా 6లో..

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బీఆర్ఎస్ అంటే దయ్యాల రాష్ట్ర సమితి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్‌పై మరోసారి ధ్వజమెత్తారు సీఎం రేవంత్‌రెడ్డి,. బీఆర్ఎస్ అంటే దయ్యాల రాష్ట్ర సమితి అంటూ విమర్శించారు. తమ పార్టీ బీఆర్ఎస్‌లో దెయ్యాలు చేరినయి అని సొంతింటి బిడ్డనే అంటోందని సీఎం రేవంత్ ఇక్కడ ఉదహరించారు. జిల్లాలోని తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పదేళ్లలో మొదటి తారీఖే జీతాలు పడ్డాయా అని ఉద్యోగుల కుటుంబాలని అడుగుతున్నా.

ఇన్ స్టాల్ మెంట్లలో జీతాలు ఇచ్చినోడు నన్ను ప్రశ్నిస్తాడా?, బంగారు తెలంగాణ ముసుగులో బొందలగడ్డ తెలంగాణగా మార్చినోళ్లు నన్ను విమర్శిస్తారా?,కల్వకుంట పాలన చేసినోళ్ల కల్వకుంట్ల కుటుంబమోళ్లు. వాసాలమర్రిలో ఆకుల ఆదవ్వకు అల్లనేరేడు పళ్లు ఇచ్చాడు. ఆమె ఆస్పత్రిలో పడింది. వాసాలమర్రిని స్మశానంగా మార్చాడు

పనిమంతుడు పందిరేస్తే కుక్కతోక తగిలి కూలిపోయిందన్నట్లు వాసాలమర్రిని కేసీఆర్ అలా చేశాడు. యాదగిరి గుట్టను యాదాద్రి గా మార్చారు. దాన్ని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. టీటీడీ తరహాలో



యాదగిరి గుట్టకు పాలకవర్గం ఏర్పాటు చేస్తున్నాం. మెడికల్ కాలేజ్, విద్యా సంస్థలను యూనివర్సిటీగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటాం.

తాటిచెట్టు అంత ఎదిగి మోకాళ్లలో మెదడు ఉన్న ఒకాయన గంధమల్ల రిజర్వాయర్ గురించి మాట్లాడుతున్నాడు. రెండు లక్షల కోట్లు ఇరిగేషన్ కోసం కేటాయిస్తే నల్లగొండలో ప్రాజెక్టులు ఎందుకు పూర్తిచేయలేదు. ఎవరు అడ్డం వచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తామని చెప్పాం. చేసి చూపిస్తాం

గుజరాత్ లో సబర్మతి, యూపీలో గంగా ప్రక్షాళన చేసుకున్నారు. కానీ మేం మూసీ ప్రక్షాళన చేసుకోవద్దా?,మూసీ మురికిలోనే మేం చావాలో బీజేపీ నేతలు చెప్పాలి. పుట్టబోయే బిడ్డలు కాళ్లు, కన్నులు వంకరపోతే బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు కనిపించడం లేదా?, మేం మీ ఎర్రవెల్లి, జన్వాడ ఫాంహౌస్‌ను గుంజుకుంటామని అనలేదు కదా?, మూసీ కట్టొద్దనే, ప్రక్షాళన చేయద్దనే ప్రతి పక్షాలు అడ్డుకుంటున్నాయి. పదేళ్లలో ఎస్సెల్బీసీ, గంధమల్ల, పిల్లాయిపల్లిని ఎందుకు పూర్తి చేయలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మెడికల్ కాలేజ్ ఎందుకు నిర్మించలేదు' అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు ఒక్క నోటీస్ ఇస్తేనే ఆగమాగం అవుతుందని, నెలల తరబడి జైల్లో ఉన్న తనకు ఇంకేం అనిపించాలని రేవంత్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.



# చీనాబ్ వంతెన, కత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుప్రారంబించిన్న ప్రధాని మోదీ

శ్రీనగర్, (తెలంగాణ ముచ్చట్లు)





లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమోట్ కాగా తాను డిమోట్ అయ్యానని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. ప్రధాని మోదీతో వేదిక పంచుకున్న ఆయన జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని మరోసారి లేవనెత్తారు. శుక్రవారం చీనాబ్ వంతెన, కత్రాశ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. జమ్ముకశ్మీర్‌లోని అన్ని రైల్వే ప్రాజెక్టుల్లో ప్రధానితో అనుబంధం కలిగి ఉండటం తన అదృష్టమని అన్నారు.కాగా, మొదటిది అనంతనాగ్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం, రెండవది బనిహాల్ రైల్వే టన్నెల్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొన్నట్లు ఒమర్ అబ్దుల్లా గుర్తుచేశారు. '2014లో కాట్రా రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇదే నలుగురు వ్యక్తులు ఇక్కడ ఉన్నారు. అప్పటి రైల్వే శాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా, జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా పదోన్నతి పొందారు. అయితే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి కేంద్రపాలిత ప్రాంతం సీఎంగా నన్ను తగ్గించారు. కానీ మనకు తెలియకముందే పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తారు' అని అన్నారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను మోదీ ముందు ఇలా ప్రస్తావించారు.

# తెలంగాణ సోయి లేని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)



జులై 22న దాశరథి గారి శత జయంతి ఉందని.. ఈ రోజు నుంచి ఆయన జయంతి రోజు వరకైనా ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాశరథి స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు.దాశరథి శత జయంతి ఉత్సవాలపై ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ ప్రకటిస్తుందో జూలై మొదటి వారం వరకు వేచి చూస్తామన్నారు.ఒకవేళ ప్రభుత్వం స్పందించకుంటే జులై 21, 22 తేదీల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దాశరథి శత జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, ఉద్యమకారులను పిలిచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శత జయంతి సందర్భంగా దాశరథి గారిని ప్రభుత్వం గౌరవిస్తేనే బాగుంటుందని..తాము మరోసారి ఇదే డిమాండ్ ను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని అన్నారు.చరిత్ర హీనులుగా మిగల వద్దని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నానని అన్నారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయలేదని,రైతుల అవస్థలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం కోసం ప్రజలు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. రేషన్ షాపుల్లో పేదలు పడుతోన్న ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. దాశరథి గారు నిజాం రాజ్యంలో జరుగుతోన్న అకృత్యాలను ఎండగడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వ్యక్తి అని, తన కలం ద్వారా ప్రజలను జాగృతం చేసిన గొప్ప మనిషి అని గుర్తు చేశారు. వట్టికోట అళ్వార్ స్వామి, దాశరథి గారిని ఒకే బరాక్ లో బంధిస్తే నా తెలంగాణ కోటి రతనాల వీణ అని దాశరథి గారు ఇదే ఖిల్లా రామాలయం జైలు నుంచి నినదించారని గుర్తు చేశారు. ఆ రోజు ఉద్యమ ఆకాంక్షను రగిల్చిన ఈ ప్రాంతాన్ని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా తీర్చి దిద్దడానికి ఆ రోజు కేసీఆర్ గారి ప్రభుత్వం కృషి చేసిందని.. ఎమ్మెల్సీ గా తన నిధులు రూ.40 లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాశరథి గారి శత జయంతిని గొప్పగా నిర్వహించాలని పలుమార్లు కోరానని.. ఆయన తెలంగాణ వారసత్వ సంపద అని.. ఆయన పోరాట పటిమను, రచనలను గుర్తు చేసుకోవాలని శాసన మండలిలో పదే పదే చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దున్నపోతు మీద వానపడ్డట్టుగా ఈ ప్రభుత్వం తీరు ఉన్నది. బిరుదురాజు రామరాజు గారి శత జయంతిని కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. నిజామాబాద్ జిల్లాకు దాశరథి గారితో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆయనను విస్మరిస్తోన్న ఈ ప్రభుత్వం తీరు తమను కలచి వేస్తోందని అన్నారు.



# రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కమల్ హాసన్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.కాగా, ఇటీవలే చెన్నైలో నిర్వహించిన తన చిత్రం 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దాంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్‌ను కమల్ వాయిదా వేసుకున్నారు. సినిమా వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు అప్పట్లో తెలిపారు. అయితే, 'థగ్ లైఫ్' చిత్రం గురువారం విడుదల కావడంతో నేడు నామినేషన్ దాఖలు చేశారు. కమల్‌తో పాటు మరో ముగ్గురు డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ వేశారు. సిట్టింగ్ ఎంపీ, సీనియర్ న్యాయవాది పి విల్సన్, రోకియా మాలిక్, మాజీ ఎమ్మెల్యే శివలింగం ఇవాళ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు.కాగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి కమల్ హాసన్ పార్టీ మక్కల్ నీది మయ్యం పూర్తి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాదు డీఎంకే తరపున ఆయన తమిళనాడులో ప్రచారం కూడా చేశారు. దాంతో ఆయన రాజ్యసభలో అడుగుపెట్టేందుకు డీఎంకే పూర్తి సహకారం అందించనుంది. జూన్ 19న జరిగే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో ఆయనను పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు ఎంఎన్ఎం గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఎంఎన్ఎం కమల్ హాసన్ పేరును ప్రతిపాదించగానే రాజ్యసభ సీటును ఆయనకు కేటాయిస్తున్నట్టు మిత్ర పక్ష పార్టీ డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. 2024లో ఎంఎన్ఎం పార్టీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి స్టాలిన్ ఈ కేటాయింపు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, ప్రస్తుతం ఎంఎన్ఎం పార్టీకి శాసనసభ, పార్లమెంట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదు.

# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)



ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీముల ను ఏర్పాటు చేస్తామన్నారు.అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతీ 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్? రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా ప్రతీ నెలా రెండు సార్లు కేబినెట్ నిర్వహించాలని ఆయన భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్ష చేయాలని మంత్రులు, అధికారులను సీఎం ఆదేశించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు 17 సార్లు కేబినేట్? భేటీలు జరిగాయని తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





# ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది

- అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
- ఇల్లు మంజూరు అయిన వాళ్ళు దసరా నాటికీ గృహ ప్రవేశం చేయాలి
- ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వొద్దు
- నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షలు జమ అవుతాయి
- మనలో మనకే తాగదాలు వద్దు
- వేలేరు, ధర్మసాగర్ మండలాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

**ధర్మసాగర్/వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని వేలేరు,ధర్మసాగర్ మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించి వేలేరు రైతు వేదిక ఆవరణలో,ధర్మసాగర్ మండలంలోని ఖుషి లన్స్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్ల వ్యయంతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రూ.175 కోట్లతో 3,500 ఇండ్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమకాబోతున్నాయని పేర్కొన్నారు.

ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా సాగిందని చెప్పారు. మొత్తం 18,000 దరఖాస్తుల లో 9,000 మందిని అర్హులుగా గుర్తించారని వివరించారు. మొదటి విడతలో ఎంపిక కానివారికి తదుపరి విడతల్లో అవకాశం ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎటువంటి లంచాలకూ చోటు లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అవినీతికి ఆస్కారం లేకుండా అమలు చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ పథకం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో నిస్సందేహంగా పేదలకు ఉచితంగా ఇండ్లు మంజూరవుతున్నాయని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని గుర్తు చేశారు.

రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి భారీ అప్పులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధి పనులకు వ్యతిరేకంగా అవకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు వద్దని, ప్రతీ గ్రామంలో పార్టీ జెండా ఎగరాలన్నదే లక్ష్యమని తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, ఏఐసీసీ, పిసీసీ ఆదేశాలకు లోబడి పనిచేసే వారికి పదవులు వస్తాయని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**పెద్దమందడి ఎస్సై శివకుమార్ యాదవ్**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**




నేడు బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ఉంది నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పెద్దమందడి ఎస్ఐ శివ కుమార్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మతసామరస్యాన్ని కాపాడుతూ, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి, త్యాగానికి ప్రతికగా ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు చేశామని, బక్రీద్ పండుగ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దమందడి పరిధి లో ఉన్న ఈద్గాల దగ్గర ప్రార్థన మందిరాల వద్ద ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పండగ రోజు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం మంచిది జరుగుతుందని,ప్రజలకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి ,అవసరం ఉన్న చోట పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలంతా మతసామరస్యాన్ని కాపాడుకుంటూ సామరస్యంగా,శాంతియుతంగా పరస్పరం ఇతర మతాలను గౌరవించుకుంటూ తమ పండగలను సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై కోరారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదని తెలియజేశారు. సోషల్ మీడియాలో పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా వివాదాస్పదంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు అత్యవసర సమయంలో 24/7 పోలీస్ కంట్రోల్ రూమ్ డయల్ 100 లేదా, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సంప్రదించాలని పెద్దమందడి ఎస్సై శివకుమార్ యాదవ్ కోరారు.

# పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవి జిల్లా ఎస్పీ

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



పోలీసుల విధినిర్వహన సవాళ్లతో కూడుకున్నవని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా చిన్నంబావి పోలీస్ స్టేషన్ నందు హోంగార్డుగా పని చేస్తున్న లక్ష్మణ్ రావు శుక్రవారం రోజు హోంగార్డు విధులు నుండి ఉద్యోగవిరమణ పొందినారు.ఈ సందర్భంగా హోంగార్డును వారి కుటుంబ సభ్యుల,స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ రావు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు 20 సం.రాలపాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయమని,అభినందనీయం అని వారి సేవలను కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. ఎల్లప్పుడూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఅర్బి డీఎస్పీ, ఉమామహేశ్వర రావు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్,అప్పలనాయుడు, పదవి విరమణ చేసిన లక్ష్మణ్ రావు కుటుంబం సభ్యులు నాగలక్ష్మి,రవి తేజ, అఖిల దివ్య,అరునిమ సుజీవన్ రావు,రఘు హర్ష గోపాల్ తదితరులు పాల్గొన్ని సన్మానం చేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

భక్తి భావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని నామ తన ప్రకటనలో పేర్కొన్నారు.






# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన

- బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ బాణం విష్ణు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని పెద్దమందడి ఎంఈఓ బాణం విష్ణు అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో గుడివాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. పదవ తరగతి ఫలితాల్లో దాదాపు 100కు 100% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి వెల్టూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్,రఘువర్ధన్ రెడ్డి, ఉప్పరి శేఖర్,కావలి వెంకటయ్య,శాంతయ్య, శంకర్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ యువ నాయకుడు సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా బిఆర్ఎస్ యువ నాయకుడు పానుగంటి సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సురేష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం పార్టీ కోసం పనిచేస్తూ.. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తుంటాడు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ... మరోపక్క అనేక సేవ కార్యక్రమాల్లో పాల్గొని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు సురేష్ కుమార్. అందరి మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని సురేష్ కుమార్ తెలిపారు. అలాగే నా పుట్టినరోజు సందర్భంగా.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి టి రాజయ్య, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు

- పలుస శంకర్ గౌడ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేటు పాఠశాలలు వద్దు అని వనపర్తి జిల్లా యాపర్ల జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వలస శంకర్ గౌడ్ అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనపర్తి జిల్లా యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నెహ్రూ మియాపూర్ గ్రామంలో గ్రామసభ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మరియు ప్రాథమిక పాఠశాల మియాపూర్ ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ,ఉపాధ్యాయ సిబ్బంది,గ్రామ ప్రజలు కలసి ప్రారంభించడం జరిగింది. బడి ఈడు గల పిల్లలందరూ తప్పనిసరిగా ప్రభుత్వ బడిలోనే చదవాలని ప్రభుత్వ బడులలో ఉచిత విద్య,నాణ్యమైన విద్య,ఉచిత దుస్తులు రెండు జతలు,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, వారంలో మూడుసార్లు గుడ్డుతో సన్న బియ్యంతో ఉచిత మధ్యాహ్నం భోజన పథకం,ప్యానెల్ డిజిటల్ క్లాసులు, ఉన్నత విద్యార్హతలు మరియు అనుభవం గల ఉపాధ్యాయులచే బోధన,విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతినెల సమీక్ష సమావేశాలు, విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ గ్రంథాలయ సౌకర్యం , మొదలగు మౌలిక వసతులను కల్పించడం జరుగుతున్నందున ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొహినోద్దీన్,వెంకటేశ్వర్లు,బాలమ్మ, ఈశ్వర్ రెడ్డి,శ్రీధర్,ఇందిరమ్మ, రమేష్,ఆంజనేయులు , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు స్వరాజ్యం బాబురెడ్డి,గ్రామస్తులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో లాయర్ల కోసం యూనిఫామ్ క్లాత్ ల అందజేతబు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా సేవలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని.. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. జూనియర్ లాయర్లు, న్యాయవాదుల కోసం యూనిఫాం క్లాత్ ను సిద్ధం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఒక్కొక్కరికీ రెండు జతల చొప్పున యూనిఫామ్ క్లాత్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. న్యాయవాద సొసైటీ బాధ్యులు కే.రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం, అశ్వారావుపేట, సత్తుపల్లి, మధిర ప్రాంతాల లాయర్లు, జూనియర్లకు ఒక్కొక్కరికీ రెండు జతలు చొప్పున అందజేస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా ప్రజలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు

- ముస్లిం మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం ఫౌండర్ నజీరుద్దీన్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ముస్లిం మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం ఫౌండర్ నజీరుద్దీన్ బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అని ఫౌండర్ నజరుద్దీన్ అన్నారు. బక్రీద్ పండుగలను పురస్కరించుకొని శనివారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గల ముస్లిం గ్రామ వైద్యులందరికీ మరియు ముస్లిం మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం యూనియన్ మిత్రులకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రజలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మనుషులంతా ఒకటే అనే సందేశము కృపానిలో దాగి ఉన్నదని వారు తెలిపారు దీని గురించి దివ్య ఖురాన్ సృష్టిగా తెలుపుతుందన్నారు జిల్లాలో ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు



## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ వాస్తవ్యులు యెనిగళ్ళ నీలకంఠేశ్వరరావులక్ష్మీ ప్రసూన ల కుమారుడు మోహన్ చైతన్య వివాహం, ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెం వాస్తవ్యులు కుతుంబాక వెంకటరమణకవితల కుమార్తె వర్ష తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వివాహ రిసెప్షన్ శుక్రవారం మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమారుడు బావ దేవభక్తిని నవీన్, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, దుద్దుకూరి రాజా తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

శుక్రవారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన ఆదూరి.సుకన్య తండ్రి సైదులు కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణ మూర్తి నాయుడు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వారి సిఫార్సు మేరకు మంజూరైన చెక్కును 60 వేల రూపాయలు మంజూరు చేసినారు కావున ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి మదిని లక్ష్మయ్య పంది మురళీకృష్ణ ఎస్ కే భాష చాట్ల కృష్ణ మామిళ్ళ వెంకటరత్నం ఆదూరి. ఆరోగ్యం పాల్గొని ఈ చెక్కును పంపిణీ చేసినారు ఈ చెక్కు లబ్ధిదారు సుకన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు

# హుస్నాబాద్‌లో ఘనంగా తెలంగాణ రైతు మహోత్సవం



హుస్నాబాద్,తెలంగాణ ముచ్చట్లు: సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం తెలంగాణ రైతు మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హాజరై మహోత్సవాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతుల ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి దోహదపడే విధంగా మహోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన వన, పశుసంవర్ధక, మత్స్య శాఖలతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన ప్రైవేట్ సంస్థల 150 స్టాల్‌స్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనల్లో ఆధునిక పరికరాలు, ఉత్పత్తులు, శిక్షణా సమాచారాన్ని రైతులకు అందిస్తున్నారు.కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు, ఆయిల్ ఫెడ్ సిబ్బంది, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు...

- చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి
- బక్రీద్ పర్వదినాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





బక్రీద్ పండుగ పర్వదినాలను కులమతాలకు అతితంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను అప్రమత్తం చేశామని, అదేవిధంగా మసీదు, దేవాలయం,చర్చి ల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువులు అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్ట్ పాయింట్స్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయ విక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు వుంటాయని అన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే.. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100ను, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి హింసకు తావులేకుండా పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారం అందిస్తారని అకాంక్షించారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

శుక్రవారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో వివాహా వేడుకలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు . గ్రామానికి చెందిన చింతకాని మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ రిసెప్షన్ కార్యక్రమం కి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిన్ని లక్ష్మయ్య చాట్ల వెంకటీ మొదలగు వారు పాల్గొన్నారు



## బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:**

బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు వర్ధన్నపేట శాసన సభ్యుడు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రేమ, శాంతి, సహనం, దయ, కరుణ, సత్యం వంటి విలువల్ని మహ్మద్ ప్రవక్త బోధించారనీ, అవి నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని, ప్రస్తుతం పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతోందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో రాష్ట్రంలో శాంతిభద్రతలు స్థిరంగా కొనసాగుతున్నాయని, మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

తెలంగాణ ముస్లిం సమాజం ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సమాజం అంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నారు.





# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- పర్వతగిరిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ
- పట్టాలను అందజేసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

**పర్వతగిరి,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పర్వతగిరి గాయత్రీ గార్డెన్స్ లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట శాసన సభ్యుడు కె.ఆర్. నాగరాజు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మగౌరవంతో జీవించేలా పేదలకు ఇళ్లు కట్టిచ్చే సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేసినట్లు విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు ఇప్పుడు ప్రభుత్వం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలన్నారు.

ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కి గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలతోపాటు త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అదే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

తాను పుట్టి పెరిగింది పర్వతగిరి నేలే అని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. ఇక్కడి ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






# ధర్మసాగర్‌లో బడిబాట గ్రామసభ

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు):**

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బడిబాట గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షత వహించగా, మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామంలోని 10 అంగన్వాడి కేంద్రాల టీచర్లు, స్వయం సహాయక బృందాల బాధ్యులు హాజరయ్యారు.

గ్రామంలోని అన్ని వార్డుల్లో బడిబయట పిల్లల్ని గుర్తించి, వారు వయోపరంగా తగిన విద్యాసంస్థల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. రెండున్నర నుండి ఐదేళ్ల లోపు పిల్లలను సమీప అంగన్వాడి కేంద్రాల్లో, ఐదు నుండి తొమ్మిది సంవత్సరాల వయసు పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో, పదిహేను సంవత్సరాల లోపు బాలబాలికలను సమీప ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేర్చాలని నిర్ణయించారు.

ఇలాకాలో డ్రాప్ అవుట్‌గా ఉన్న పదిహేను సంవత్సరాల పైబడిన పిల్లలను ఓపెన్ స్కూల్ ద్వారా చదువు కొనసాగించేందుకు ప్రోత్సహించాలని, మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. పిల్లల సర్వతోముఖ అభివృద్ధి, గుణాత్మక విద్య కోసం శ్రమించాలని ఆకాంక్షించారు.





# బీఆర్ఎస్ యువజన నాయకుడి గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు**

మండలంలోని , కరుణాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు సుమన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై, సుమన్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య మాట్లాడుతూ, "నూతన గృహ ప్రవేశం అనేది ఒక్క ఇంటికి మాత్రమే కాకుండా, కుటుంబానికి కొత్త ఆరంభం. ఇది ఆధ్యాత్మికతకు, కుటుంబ ఐక్యతకు సంకేతం. ఈ ఇంటిలో సుఖసంతోషాలు, శాంతి స్థిరంగా ఉండాలి," అని ఆకాంక్షించారు. అలాగే, పార్టీ సేవలో యువ నాయకుల పాత్రను కొనియాడుతూ, రాజారపు సుమన్ బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడంలో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

సమాజ సేవ పట్ల యువతలో ఉన్న ఆసక్తి నిజంగా అభినందనీయమని, గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే యువ నాయకులకు పార్టీలో అన్ని విధాలుగా మద్దతు ఉంటుందన్నారు. అలాంటి నాయకుడి గృహప్రవేశానికి రావడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ సుమన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటి అభివృద్ధి, కుటుంబ ఐక్యత, సామాజిక సేవ పట్ల మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.






# జాతీయ విద్యా శాఖ కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో గురువారం జరిగిన జాతీయ విద్యాశాఖ పరిధిలోని కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఎంపీ డాక్టర్ ప్రభ మల్లికార్జున్, రంజిత్ రంజన్ తో కలిసి చర్చించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పాల్గొన్న ఈ సదస్సులో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల విద్య, ఉన్నత విద్యలలో మాతృ భాషల ప్రాధాన్యం అధికంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా.. సంబంధిత కమిటీకి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందేలా.. మన బోధనా విధానం ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

- త్యాగానికి, ఐక్యతకు ప్రతీకగా బక్రీద్ పండుగ

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



బక్రీద్ (ఈద్ ఉల్ అధా) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య. ఈ సందర్భంగా ఆమె చేసిన ప్రకటనలో త్యాగం, సహనం వంటి విలువలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే ఈ పండుగ భక్తి, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతంగా నిలుస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకోవాలన్నా కోరారు. అల్లాహ్ దయతో ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సామాజిక సమగ్రతకు, సోదర భావానికి ఈ పండుగ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.



# బడిబాట కార్యక్రమంతో గ్రామాల్లో విద్యా చైతన్యం

- మడికొండ గ్రామసభకు ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు

**ఖాజీపేట,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని గ్రామసభల ద్వారా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఖాజీపేట మండలంలోని మడికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామసభ నిర్వహించబడింది. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు, యువకులు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందించే ప్రధాన వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అన్ని మౌలిక వసతులను సమకూర్చుతున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు.

ప్రతి ఉపాధ్యాయుడు తన పరిధిలోని గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తల్లిదండ్రులకు వివరించాలని, వారిలో విశ్వాసం కలిగించాలని ఆయన సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు నూతన బోధన విధానాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. తరగతుల్లో ఆధునిక బోధన సాంకేతికతను ఉపయోగించి బోధన జరగనున్నదని, ఇందుకోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో డిజిటల్ తరగతిగదులు ఏర్పాటు చేసినట్టు వివరించారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫార్ములు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు వంటి అనేక వసతులను అందించిందన్నారు. పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ చైతన్య అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి మనోజ్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రగట్టు స్వామి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచడం ద్వారా విద్యార్థుల నమోదు పెంచాలని, అందుకు సమగ్రంగా కృషి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

# గుండె పోటుతో తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి అకాల మరణం

- నివాళులు అర్పించిన కలెక్టర్ ప్రావీణ్య,ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



హనుమకొండ మండల తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి గుండె పోటుతో ఈ శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా పరమపదించారు. ఈ విషాద వార్త మండలాన్ని శోకసంద్రంగా మార్చింది. అధికార వర్గాలు, ప్రజాప్రతినిధులు, ఆయన తోటి సహచరులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

శ్రీపాల్ రెడ్డి భౌతిక ఖాయానికి నివాళులర్పించేందుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్య, అదనపు కలెక్టర్, ఇతర తహసీల్దార్‌లు, అధికారులు హాజరయ్యారు. వారి అంతిమ దర్శనానికి పలువురు వచ్చి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ – "శ్రీపాల్ రెడ్డి విధి నిర్వహణలో ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచారు. నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా ఉండే ఆయన అకాల మరణం చాలా బాధాకరం. కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను," అని వ్యాఖ్యానించారు.

కర్ర శ్రీపాల్ రెడ్డి హనుమకొండ మండలంలో తహసీల్దార్‌గా సేవలందిస్తూ ప్రజల సమస్యలపై స్పందనతో పనిచేశారు. ఎలాంటి ఒత్తిళ్లకూ లోనవకుండా తన విధిని నిజాయితీగా నిర్వర్తిస్తూ అధికార యంత్రాంగానికి ఆదర్శంగా నిలిచారు.తన మరణం తోటి ఉద్యోగులు, స్థానిక ప్రజల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. జిల్లా స్థాయి అధికారులంతా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)



ఏండ్ల తరబడి నిలువ నీడలేక, తలదాచుకోవడానికి గూడు లేని చెంచులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు నాలుగు ఐటిడిఏ పరిధిలోగల చెంచు, కొలం, తోటి, కొండరెడ్లకు 13,266 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని అలాగే రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాలకు ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేశామని దీనితో కలిపి గిరిజనులకు ఇంతవరకు 22,016 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఇండ్లకు తక్షణమే లబ్దిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల నిర్మాణం జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని , దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు.



# తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పోస్టర్ ను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ సోనిబాల దేవి లు విడుదల చేశారు.

మూడు అంచెల్లో ఎంపిక ప్రక్రియ హకీంపేట్, కరీంనగర్, అదిలాబాదులో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుంది.16 జూన్ నుండి 19 జూన్ వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో 23 జూన్ నుండి 26జూన్ వరకు అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి జులై 5వరకు ఎంపిక జరుగుతుంది.

హకీంపేటలో బాలురులకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు ,కరీంనగర్ లో బాలురులకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు అదేవిధంగా అదిలాబాదులో బాలురకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు మొత్తం 120సీట్లకు ఈ ఎంపిక జరుగుతుంది. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండిరగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 6 ఐ 10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ ఎత్తు బరువుజి మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. వయసు దృవీకరణ పోస్టర్ బోన్ అబ్ నార్మలిటిస్ లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. 01 092016 నుండి 308 2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులు.

దివి: 07 6 2025 నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. విద్యార్థిని విద్యార్థులు తమ మొబైల్ నుండి కానీ, లేదా యు ఆర్ ఎల్ షషష.స్త్రంం.వశ్రీaఅస్త్రaఅa. స్త్రశీజ.ఱఅ లో తమ వివరాలు నమోదు చేసుకోనవచ్చు.అదేవిధంగా ఈ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఒక ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను కూడా రూపొందించి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరిగింది. మరింత సమాచారం కొరకు పరీక్షలు నిర్వహించే తేదీ ప్రదేశము మరియు ఇతర వివారాలకు సంబంధిత జిల్లా క్రీడా మరియు యువజన శాఖ అధికారులను సంప్రదించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు తెలంగాణ క్రీడా పాఠశాలల డైరెక్టర్ శ్రీమతి ఏ సోనీ బాలాదేవి గారు ఒక ప్రకటనలో కోరారు. ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా ఉండేవిధంగా అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు.శనివారం నుండి విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉబ్బసానికి చేప ప్రసాదంతో ఉపయోగం నిల్

- ఉబ్బస వ్యాధిగ్రస్తులకు శాస్త్రీయ వైద్యం ప్రభుత్వ కర్తవ్యం
- జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యుల ఉద్ఘాటన

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఉబ్బసానికి చేప ప్రసాదం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని, దీని వల్ల అనేక దుష్ఫలితాలు ఒనగూరుతాయని ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చేపప్రసాదంఉబ్బసానికి ముందు కాదు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యులు సి.భారవి, ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్‌పివి గణేష్‌బాబు, కొప్పు ధనమూర్తి, గోపగాని సురేందర్ పాల్గొని ప్రసంగించారు. ఉబ్బసం అనే వ్యాధి చాలా మందికి అనాదిగా ఉందని, సాధారణంగా వేసవి కాలం నుండి వర్షాకాలానికి మారే క్రమంలో అనేక ఎలర్జీలతో పాటు శ్వాస సంబంధమైన ఎలర్జీలు కూడా వస్తుందని, ఉబ్బసం ప్రధానం
గా వాయు సంబంధ కాలుష్యాల వల్ల సోకే వ్యాధి అని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లో తయారయ్యే మ్యూకస్ గొంతు ద్వారా తరచూ రావడం జరుగుతుందన్నారు. ఈ మ్యూకస్ లేదా తెమడను చేప తింటుందనే అపోహ ప్రజల్లో నాటుకపోయిందని, దీనిని ఆసరాగా చేసుకుని అనేక ప్రాంతాల్లో చేప ప్రసాదం పేరుతో ఇవ్వడమనేది పెద్దమూఢ నమ్మకంగా వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.మోహన్, కె.రామారావు, కోశాధికారి టి.శివన్నారాయణ, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, ఎస్వి ఆర్ పురుషోత్తమరావు, టి.రాఘవయ్య, ఆర్. శ్రీరాములు, వంజాకు లక్ష్మీ నారాయణ, డాక్టర్ సుబ్బారావు, జిల్లా నాయకులు పి. రామకృష్ణ, నామా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదు

**సి.భారవి, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు సి.భారవి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్మా అనేది దీర్ఘకాలిక వ్యాధి అని, దీనికి చేప ప్రసాదం ఇవ్వడం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని అన్నారు. ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం సరైంది కాదన్నారు. దీనిపై జెవివి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటివి విరివిగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.

## చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదు

**ఎస్.వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు**

ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదని ప్రముఖ వైద్యులు ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదన్నారు. చేప ప్రసాదం తీసుకోవడం వల్ల ఉబ్బసం తగ్గకపోకపోవడంతో పాటు అనేక దుష్ఫలితాలు ఉంటాయన్నారు. ఆస్మాకు దీర్ఘకాలిక వైద్యం ఉందని, ప్రజలు అపోహ పడి చేప ప్రసాదం తీసుకుని అనేక దుష్పరిణామాలకు లోను కావద్దని సూచించారు.

## చేప ప్రసాదంతో నష్టం

**కొప్పు ధనమూర్తి, ప్రముఖ వైద్యులు**

ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో నష్టం వాటిల్లుతుందని ప్రముఖ వైద్యులు కొప్పు ధనమూర్తి పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి అయిన ఆస్మాకు శాస్త్రీయత ఉన్న మందులు ఉన్నాయన్నారు. చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదన్నారు. బతికున్న చేపను నోట్లో వేయడం వల్ల అది కడుపులోకి పోకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్తే ప్రాణాలు పోయే ప్రమాదముందని అన్నారు. దీని వల్ల నష్టమే అధికమన్నారు.

## చేపప్రసాదానికి శాస్త్రీయత లేదు

**ఎస్‌పివి కిషోర్‌బాబు, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు ఎస్‌పివి కిషోర్ బాబు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదం వల్ల జబ్బు తగ్గకపోగా రోగం పెరిగే అవకాశముందన్నారు. ఆస్మాకు ప్రత్యేక మందు కనిపెట్టారని, ఇది దీర్ఘకాలిక వ్యాధి అని అన్నారు. అశాస్త్రీయమైన మందులు వాడవద్దని సూచించారు. చేపప్రసాద పంపిణీకి ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని అన్నారు.

## చేపప్రసాద నష్టాలపై అవగాహన పెంచాలి

**గోపగాని సురేందర్, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదం వల్ల జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రముఖ వైద్యులు గోపగాని సురేందర్ పేర్కొన్నారు. జెవివి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జెవివి కార్యక్రమాల వల్ల ప్రసాదానికి వెళ్లే జనాభాను తగ్గించగలిగామన్నారు. ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయత లేని ప్రసాదం వినియోగించడం వల్ల అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు.





# చిన్నారుల కళ్ళలో ఆనందమే లక్ష్యం

- 2 వందల మంది రక్తదానం చేయడం హర్షణీయం
- పుట్టినరోజు పిలుపుతో వందల మంది రక్తమివ్వడం గర్వకారణం
- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కళ్ళలో ఆనందాన్ని చూడటమే లక్ష్యంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు "శ్రీ బాలాజీ ఎస్టేట్స్" అధినేత వాత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. రవి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో చేపట్టిన ఈ శిబిరంలో 2 వందల మంది శ్రీ బాలాజీ ఎస్టేట్స్ మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యోగులు, అభిమానులు తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఇచ్చిన ఒకే ఒక్క పిలుపును అందుకుని వందలాది మంది రక్తదానం చేయడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఇది హర్షించదగిన పరిణామమన్నారు. తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు నిత్యం నెత్తుటి యుద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. బాల్యంలోనే పసిపిల్లలు బలిపీఠం ఎక్కు కూడదని సంకల్పంతోనే ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.అలాంటి పిల్లలకు రక్తం ఇచ్చి కాపాడటం మనందరి కర్తవ్యంగా భావించాలని తెలిపారు. అందుకే తన జన్మదిన వేడుకల్లో ఆడంబరాలకు బదులుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని భావించినట్లు స్పష్టం చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన ఈ రక్తదాన శిబిరానికి వందలాదిగా తరలిరావడం శుభ పరిణామం అన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తల సేమియా పిల్లలకు రక్తం ఎక్కించడంతో పాటు మెడిసిన్స్ అవసరం కూడా అధికంగా ఉంటుందని బావించి శ్రీ బాలాజీ ఫౌండేషన్ తరపున 2 లక్షల రూపాయలు విరాళంగా చెక్కు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం వత్సవాయి రవి జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ప్రధాన కార్యాలయం ఇన్ చార్జ్ పోగుల రవికుమార్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, రవి కుమార్, డాక్టర్ నారాయణ మూర్తి, కార్యాలయం సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, సంకల్ప ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిన స్నేహబంధం

**న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)**





అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య స్నేహబంధం చెడిరది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవల డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అదేసమయంలో మస్క్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మస్క్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది.ఆయన సంస్థ టెస్లా షేర్లు భారీగా పతనమయ్యాయి గురువారం నాటి ట్రేడిరగ్‌లో టెస్లా షేర్లు ఏకంగా 14శాతం పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షల కోట్లన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం.అమెరిక న్లకు పన్ను తగ్గించేందుకు బిగ్ ట్యాక్స్ బ్రేక్ బిల్లును ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చింది. ట్రంప్‌మస్క్ మధ్య దూరానికి ఈ బిల్లే ప్రధాన కారణమని చెప్తున్నారు. ఈ బిల్లుతో ధనికులకు 4.5 లక్షల కోట్ల డాలర్ల మేర లబ్ధి చేకూరి, పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు మరుగున పడుతాయని మస్క్ తప్పుబడుతున్నారు. ఇదో అసహ్యకరమైన బిల్లుగా ఆయన అభివర్ణించారు. రుణ పరిమితిని పెంచి అమెరికా ఆర్థికాన్ని దివాలా తీయించేలా ఉన్న ఇలాంటి బిల్లుకు మద్దతిచ్చిన వారికి సిగ్గు ఉండాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కిల్ ది బిల్' అంటూ ట్వీట్ చేశారు. అయితే, ఎలక్ట్రిక్ కార్లకు రాయితీ తగ్గింపు అంశం బిల్లులో ఉండటం వల్లే మస్క్ దీన్ని వ్యతిరేకిస్తున్నారని ట్రంప్ వర్గం ఎదురు దాడికి దిగుతున్నది.

# నీట్-పీజీ-2025 పరీక్షను వాయిదాకు సుప్రీం కోర్టు ఆమోదం

**న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)**

నీట్‌పీజీ2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది.నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ ఇటీవలే సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌బీఈఎంఎస్ అభ్యర్థనను తిరస్కరించింది. పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. అందుకే ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. ఈ క్రమంలో ఈ నెల 15న జరగవలసిన నీట్‌పీజీ, 2025ను వాయిదా వేస్తున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ మూడు రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. మే 30న సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాల మేరకు తమ టెక్నాలజీ భాగస్వామి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఙజూ%) లిమిటెడ్ సాధ్యమైనంత త్వరగా పరీక్షను నిర్వహించడానికి అనువైన తేదీగా ఆగస్టు 3ని నిర్ణయించిందని, ఈ తేదీన పరీక్షను నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని ఎన్‌బీఈ సుప్రీంకోర్టును కోరింది. రెండు షిఫ్టుల్లో కాకుండా ఒకేషిఫ్టులో పరీక్షను నిర్వహించాలని సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా జూన్ 15న నిర్వహించాల్సిన నీట్‌పీజీ పరీక్షను వాయిదా వేసినట్లు ఎన్‌బీఈ తెలిపింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. నీట్ పీజీ2025 పరీక్ష ద్వారా ఎంఎస్ కోర్సులో 12,690, ఎండీ కోర్సులోని 24,360, పీజీ డిప్లొమా కోర్సులోని 922 సీట్లను భర్తీ చేయనున్నారు.

# రూ.1,244 కోట్ల కుంభకోణం కేసులో తన్మయ్ శర్మ అరెస్ట్..



దర్యాప్తులో భాగంగా వారు దక్షిణ కాలిఫోర్నియాలోని సావరిన్ హెల్త్ చికిత్సా కేంద్రాలు, దాని ప్రధాన కార్యాలయం, శర్మ ఇంటిని సోదా చేశారు. ఆ కంపెనీ 2018లో తన కార్యకలాపాలను మూసివేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో వ్యక్తి పాల్ జిన్ సేన్‌ను కూడా అరెస్టు చేశారు.. భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త తన్మయ్ శర్మ లాస్ ఏంజిల్స్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక ప్రధాన ఆరోగ్య సంరక్షణ మోసం కేసులో అరెస్టు అయ్యారు. ఈ కేసు మొత్తం విలువ దాదాపు రూ.1,244 కోట్లు (ఖుణ 149 మిలియన్లు). 61 ఏళ్ల శర్మ సావరిన్ హెల్త్ గ్రూప్ వ్యవస్థాపకుడు, మాజీ జజుూ. ఈ సంస్థ గతంలో వ్యసనం నుండి బయటపడటం, మానసిక ఆరోగ్య సేవలను అందించేది. ఖు డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ప్రకారం, శర్మ నకిలీ క్లెయిమ్‌ల ద్వారా ఆరోగ్య బీమా కంపెనీలకు మొత్తం ఖువి 149 మిలియన్లను మోసం చేశారు. తన కేంద్రాలకు రోగులను నియమించుకోవడానికి అతను దాదాపు వి21 మిలియన్లు (సుమారు రూ. 175 కోట్లు) అక్రమ లంచాలు కూడా ఇచ్చారని తేలింది. ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ అతనిపై ఎనిమిది నేరారోపణలు నమోదు చేసింది. వాటిలో నాలుగు వైర్ మోసం, ఒక కుట్ర అభియోగం, అక్రమ రిఫెరల్స్‌కు సంబంధించిన మూడు అభియోగాలు ఉన్నాయి. కాలిఫోర్నియా సెంట్రల్ డిస్ట్రిక్ట్‌లోని ఖు అటార్నీ కార్యాలయం ప్రకారం, సావరిన్ హెల్త్ గ్రూప్ మోసపూరిత వ్యూహాలను ఉపయోగించి, రోగులను వారికి తెలియకుండానే బీమా పథకాలలో మోసపూరితంగా నమోదు చేసింది. ఖీదీI ఈ కేసును 2017లో దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో భాగంగా వారు దక్షిణ కాలిఫోర్నియాలోని సావరిన్ హెల్త్ చికిత్సా కేంద్రాలు, దాని ప్రధాన కార్యాలయం, శర్మ ఇంటిని సోదా చేశారు. ఆ కంపెనీ 2018లో తన కార్యకలాపాలను మూసివేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో వ్యక్తి పాల్ జిన్ సేన్‌ను కూడా అరెస్టు చేశారు. అతను నిర్దోషి అని అంగీకరించాడు. అతని విచారణ జూలై 29న ప్రారంభం కానుంది. నేరం రుజువైతే, అతను ప్రతి వైర్ మోసం ఆరోపణకు 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష, కుట్రకు ఐదు సంవత్సరాలు, అక్రమ కిక్‌బ్యాక్ కౌంట్‌కు 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. తన్మయ్ శర్మ అస్సాంలోని గౌహతికి చెందిన వ్యక్తి. అతను 1987లో దిబ్రూఘర్ మెడికల్ కాలేజీ నుండి మెడిసిన్ చదివాడు. అలాగే ఢల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశాడు. దీని తరువాత, అతను ఖఖ, తరువాత ఖు కి వెళ్లి, అక్కడ వైద్యం, పరిశోధన రంగంలో పనిచేశారు. శర్మ మొదట్లో తన ఫార్మాస్యూటికల్ ట్రయల్స్‌కు ఖఖలో గుర్తింపు పొందాడు. అతను 1987 లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తన మొదటి వైద్య లైసెన్స్ పొందాడు. తరువాత 1988 లో యునైటెడ్ కింగ్‌డమ్ జనరల్ మెడికల్ కౌన్సిల్ నుండి రెండవ లైసెన్స్ పొందాడు. స్కిజోఫ్రెనియా, మానసిక ఆరోగ్య సమస్యలపై తన పరిశోధనలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. సంవత్సరాలుగా అతను 200 కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించాడు. అలాగే ఐదు పుస్తకాలను కూడా రాశారు. రాశాడు. ఆయన అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పరిశోధనా వైద్యుడు. ఆయన పని మానసిక అనారోగ్యాలలో మెదడు పనితీరు, జ్ఞానం, మానవ ప్రవర్తనపై దృష్టి సారించింది. శర్మ అనేక సంపాదకీయ బోర్డులలో పనిచేశారు. 14 అంతర్జాతీయ వైద్య పత్రికలకు పీర్ సమీక్షకుడిగా ఎంపికయ్యారు. యాంటిసైకోటిక్స్ అభివృద్ధిని నియంత్రించే వివిధ సలహా బోర్డులలో పనిచేశారు. తన్మయ్ శర్మ తండ్రి ఫణి శర్మ అస్సాంలో ప్రసిద్ధ నాటక కళాకారుడు. నటుడు, దర్శకుడు. ఫణి శర్మ అనురాధ, ఇప్పుడు మూసివేసిన రూపాయన్, అనుపమ సినిమా హాళ్ల యజమాని కూడా.




## బ్యాంక్ వినియోగదారులకు గుడ్‌న్యూస్..

ఈ యాప్ ద్వారా ఎంపిక చేసిన బ్రాండ్స్, అలాగే ఎంపిక చేసిన బ్రాండ్, ఇంధన ఖర్చులపై 3% వరకు రివార్డులు, డెబిట్ కార్డ్ లావాదేవీలపై జీరో ఫారెక్స్ మార్కప్, ఉచిత లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాలను అందిస్తుంది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ తన అధునాతన ఆర్థిక యాప్ 'ఇండీ' ని మరింతగా విస్తరించుకుంటోంది. 1.5 కోట్ల మందికి పైగా ఉన్న రిటైల్ బ్యాంకింగ్ కస్టమర్లందరికీ ఈ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. సేవింగ్స్ అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రుణాలు, క్రెడిట్ కార్డులు, మ్యూచువల్ ఫండ్స్ సహా అనేక సేవలను ఒకే డిజిట్ వేదికగా అందిస్తోంది.ఈ యాప్ ఇప్పటికే గణనీయమైన పురోగతిని సాధించింది. 1.4 మిలియన్లకు పైగా కొత్త ఖాతాలు తెరవబడ్డాయి. 50% నెలవారీ యాక్టివ్ యూజర్ రేటు (వీAఖ) పరిశ్రమ బెంచ్‌మార్క్ 40% కంటే చాలా ఎక్కువగా ఉంది. ఈ యాప్ నంబర్‌లెస్ డెబిట్ కార్డ్, వర్చువల్ సింగిల్‌యూజ్ కార్డ్, డైనమిక్ ఏటీఎం పిన్‌లు వంటి వినూత్న ఫీచర్లను అందిస్తుంది. ఈ యాప్ ద్వారా డిజిటల్, బ్రాంచ్‌రహిత ఆన్‌బోర్డింగ్ ప్రక్రియ ద్వారా రోజువారీ బ్యాంకింగ్ లావాదేవీలు సులభతరం చేసేలా ఉంది. ఈ సందర్భంగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్, స్ట్రాటజీ హెడ్ చారు సచ్‌దేవా మాథుర్ మాట్లాడుతూ, ప్రస్తుత రిటైల్ వినియోగదారులందరికీ ఈ యాప్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులు నేటికాలానుగుణంగా మారుతున్న అవసరాలకు తగినట్లుగా అన్ని రకాల సేవలు పొందేలా డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను సృష్టించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ యాప్ ద్వారా ఎంపిక చేసిన బ్రాండ్స్, అలాగే ఎంపిక చేసిన బ్రాండ్, ఇంధన ఖర్చులపై 3% వరకు రివార్డులు, డెబిట్ కార్డ్ లావాదేవీలపై జీరో ఫారెక్స్ మార్కప్, ఉచిత లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాలను అందిస్తుంది. వడ్డీ రేటుతో అనుసంధానమై పొదుపు, ఆటో స్వీప్ ఫీచర్లు, రూ.5 లక్షల వరకు ఫ్లెక్సిబుల్ లైన్ ఆఫ్ క్రెడిట్ వంటి స్మార్ట్ డిపాజిట్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

## పీఅండ్‌జీలో 7వేల మంది ఉద్యోగులపై వేటు

ప్రముఖ గ్లోబల్ ఎఫ్‌ఎంసీజీ కంపెనీ ప్రాక్టర్ అండ్ గ్లాంబుల్ వచ్చే రెండేళ్లలో తమ ఉద్యోగుల్లో 15 శాతం మందిని ఇంటికి పంపించాలని నిర్ణయిం చింది. ప్రపంచ వ్యాప్తంగా తనకున్న ఉద్యోగుల్లో దాదాపు 7,000 మందిపై వేటు వేయనున్నట్టు వెల్లడిరచింది. స్థానిక చట్టాలకనుగుణంగా తొలగింపులను చేపట్టనున్నట్టు తెలిపింది. ప్రాంతాల వారిగా ఎంత మందిని తొలగించేది ప్రస్తుతం సమాచారం అందుబాటులో లేదని పేర్కొంది. ఉద్వాసనలకు సంబంధించి రాబోయే రెండు ఆర్థిక సంవత్సరాల్లో ప్రణాళికలు అమలు చేయబడతాయని ఆ కంపెనీ తెలిపింది. ''వాటాదారులకు నగదు రాబడిపై తమ బలమైన ట్రాక్ రికార్డ్‌ను కొనసాగిస్తాము. ఆర్థిక సంవత్సరం 202425 తొలి మూడు త్రైమాసికాల్లో వాటాదారులకు 13 బిలియన్ డాలర్ల విలువ చేసే డివిడెండ్, షేర్ల పునకొనుగోళ్ల ద్వారా అందించాము.'' అని పిఅండ్‌జి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఆంద్రీ షుల్టెన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శైలేష్ జెజురికార్ పేర్కొన్నారు. ''పోటీ తీవ్రంగా ఉంది. భౌగోళిక రాజకీయ వాతావరణం అనూహ్యంగా ఉంది. సాంకేతికత రోజువారీ జీవితంలోని దాదాపు ప్రతి అంశాన్ని వేగంగా మారుస్తోంది. అదే సమయంలో ప్రస్తుతం సేవలు అందని, తక్కువ సేవలు పొందుతున్న వినియోగదారుల అవసరాలను మెరుగ్గా తీర్చడం, కొత్త విభాగాలలోకి విస్తరించడం, మార్కెట్‌లను అత్యుత్తమ స్థాయిలకు పెంచడం ద్వారా భారీ వృద్ధిపై దృష్టి సారిస్తున్నాము.'' అని ఆ కంపెనీ పేర్కొంది.

# ఫ్లిప్‌కార్ట్ ఇక నేరుగా అప్పులిస్తుంది..




ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌కి రిజర్వ్ బ్యాంక్ నుంచి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) లైసెన్సు లభించింది. ఈ ఏడాది మార్చిలో ఆర్‌బీఐ దీన్ని మంజూరు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫ్లిప్‌కార్ట్ దీన్ని ధ్రువీకరించినప్పటికీ, ఇతర వివరాలను వెల్లడించలేదు.

ఎన్‌బీఎఫ్‌సీ లైసెన్సు లభించడంతో ఇకపై కస్టమర్లకు ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు అందించేందుకు వీలు లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్‌లో అమెరికన్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్‌కి ప్రస్తుతం 80 శాతం వాటాలు ఉన్నాయి. త్వరలో ఐపీవోకి వచ్చే యోచనలో ఉన్న ఫ్లిప్‌కార్ట్ తమ హోల్డింగ్ కంపెనీ ప్రధాన కార్యాలయాన్ని సింగపూర్ నుంచి భారత్‌కు మార్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించింది.

## సామాన్యులకు ఆర్బీఐ ఉపశమనం.. ఎంపీసీ సమావేశంలో కీలక నిర్ణయం



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశంలోని వాణిజ్య బ్యాంకులకు రుణాలను అందిస్తుంది. దానిని రెపో రేటు అంటారు. రెపో రేటు పెరిగినప్పుడు ఆర్బీఐ బ్యాంకులకు ఖరీదైన రుణాలను ఇస్తుంది. బ్యాంకులు రుణ భారాన్ని ఖాతాదారులపై మోపుతాయి.. రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ రెపో రేటులో 0.50 శాతం తగ్గించింది. జూన్ 4 నుండి రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి అనేక ఇతర నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో దేశ ద్రవ్య విధానంపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. గతంలో జనవరిఏప్రిల్ నెలల్లో జరిగిన సమావేశాలలో మీాజ రెపో రేటును 2525 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఆ తర్వాత రెపో రేటు 6 శాతానికి తగ్గింది. అదే సమయంలో నేటి సమావేశంలో 50 బేసిస్ పాయింట్ల కోతతో, రెపో రేటు ఇప్పుడు 5.50కి తగ్గింది. వరుసగా మూడోసారి ఈ వడ్డీ రేట్లు తగ్గించింది ఆర్బీఐ. ఈ నిర్ణయంతో గృహ, వాహన రుణాల వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. వడ్డీ రేట్ల తగ్గింపుతో స్టాక్ మార్కెట్లో జోష్ ఉంది. బ్యాంకులు రెండు బెంచ్‌మార్క్‌ల ఆధారంగా రుణాలను ఇస్తాయి. జుదీూR అంటే ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్డ్ లెండిరగ్ రేట్, వీజూR అంటే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండిరగ్ రేట్. జుదీూR నేరుగా రెపో రేటుతో ముడిపడి ఉంటుంది. అంటే రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును తగ్గించిన వెంటనే, అటువంటి రుణాల జువీI కూడా తగ్గుతుంది. అదే సమయంలో వీజూR ఆధారిత రుణాల జువీI తగ్గడానికి కొంత సమయం పడుతుంది. ఈ రెండిరటినీ ఫ్లోటింగ్ రేట్లు అంటారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశంలోని వాణిజ్య బ్యాంకులకు రుణాలను అందిస్తుంది. దానిని రెపో రేటు అంటారు. రెపో రేటు పెరిగినప్పుడు ఆర్బీఐ బ్యాంకులకు ఖరీదైన రుణాలను ఇస్తుంది. బ్యాంకులు రుణ భారాన్ని ఖాతాదారులపై మోపుతాయి. గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. ద్రవ్యోల్బణ రుణాలను తగ్గించేందుకు ఆర్‌బిఐ మార్కెట్లో లిక్విడిటీని తగ్గిస్తుంది.

# ఫుడ్ కలర్స్‌తో డేంజర్

నేటి ఆకర్షణీయమైన రంగుల స్వీట్లు, షర్బత్‌లు, ఐస్ క్రీమ్‌లలో ఉపయోగించే కృత్రిమ రంగులు ఆరోగ్యానికి హానికరం. ఐచీA నష్టం, అలెర్జీలు, ఉబ్బసం, థైరాయిడ్ సమస్యలు వంటి తీవ్రమైన సమస్యలకు కారణమవుతాయి. అమెరికాలో ఎనిమిది కృత్రిమ రంగులను నిషేధించారు. ఈ రంగులను నివారించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రకాశవంతమైన రంగుల స్వీట్లు, షర్బత్‌లు, ఐస్ క్రీమ్‌లు మనల్ని ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. అయితే.. ఇవి చూసేందుకు బాగున్నా, తినేందుకు రుచికరంగా ఉన్నా.. మన ఆరోగ్యానికి మాత్రం చేయాల్సినంత చేటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఫుడ్ కలర్ వల్ల మనకు ఎలాంటి నష్టం కలుగుతుందో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. జిలేబీలు, క్యాండీలు, షర్బెట్‌లు, ఫ్లేవర్డ్ ఐస్ క్రీంలను తయారు చేయడానికి ఉపయోగించే అనేక సింథటిక్ ఫుడ్ కలర్స్ చాలా ప్రమాదకరమైనవని ఇటీవలి పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ కృత్రిమ రంగులు కంటికి ఇంపుగా, రుచిగా ఉన్నప్పటికీ, ఐచీA నష్టంతో సహా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉన్నాయి. ఈ సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపి ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఐచీA నష్టం, చర్మ అలెర్జీలు, ఉబ్బసం, థైరాయిడ్ అసమతుల్యత, జీర్ణశయాంతర రుగ్మతలు, బలహీనమైన జ్ఞాపకశక్తి, పిల్లలలో హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు కలుగుతాయి. ఈ రసాయనాలు శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక శ్రేయస్సును కూడా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా పెరుగుతున్న పిల్లలలో ఈ ప్రమాదాలను గుర్తించిన యునైటెడ్ స్టేట్స్, మానవ ఆరోగ్యంపై విషపూరిత ప్రభావాన్ని చూపుతున్నందున ఎనిమిది సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను నిషేధించింది. నిషేధిత రంగుల జాబితా ఇదే.. ఎల్లో 5, ఎల్లో 6, రెడ్ 40, రెడ్ 3, రెడ్ 10, బ్లూ 1, బ్లూ 2, గ్రీన్ 3 వంటి కలర్స్ ఉన్నాయి.



# అన్ని రోగాలకి ఒక్కటే పరిష్కారం..



గ్రీన్ టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన పానీయం. గ్రీన్ టీలో ముఖ్యంగా పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. గ్రీన్ టీ అనగానే సాధారణంగా కొవ్వును కరిగించుకోవటానికి వాడతారు అని తెలుసు. కానీ, గ్రీన్ టీ మన శరీరానికి చాలా రకాలుగా ఉపయోగపడుతుందని, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీ వల్ల కలిగే ఎక్కువగా అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ వల్లే వస్తాయి. ఇవి మీ బాడీని ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి రక్షిస్తాయి. గ్రీన్ టీ రక్తంలోని చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. గ్రీన్ టీకి శరీరంలోని క్రొవ్వు, రక్తపీడనాన్ని తగ్గించే శక్తి వుంది. గ్రీన్ టీ కాంజేస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ వంటి గుండె సంబంధిత వ్యాధులను రాకుండా ఆపుతుంది. గ్రీన్ టీ త్వరగా బరువు తగ్గటానికి అద్భుతంగా పనిచేస్తుంది. గ్రీన్ టీ తాగటం వల్ల మెదడుకు మంచిది, మతిమరుపు రాకుండా చేస్తుంది. కీళ్లనొప్పులతో బాధ పడేవారికి గ్రీన్ టీ చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ప్రతి రోజు ఒక కప్పు గ్రీన్ టీ తాగటం వలన ఒత్తిడి నుండి ఉపశమనాన్ని పొందవచ్చు. గ్రీన్ టీలో ఎల్ థయమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒత్తిడిని కంట్రోల్ చేస్తుంది. రోజుకు ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల ఆందోళన తగ్గుతుంది. గ్రీన్ టీ తాగితే అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది. గ్రీన్ టీ తాగడం వల్ల న్యూరోడీజెనరేటివ్ సమస్యలు రావు. అల్జీమర్స్ ప్రమాదం తగ్గుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఎముకలను బలంగా మార్చడంలో గ్రీన్ టీ సహాయపడుతుంది. గ్రీన్ టీ తాగితే ఆస్టియోపోరోసిస్ రిస్క్ తగ్గుతుంది. కీళ్ల నొప్పులు మాయం అవుతాయి. ప్రతిరోజూ గ్రీన్ టీ తాగడం వల్ల జీవిత కాలం పెరుగుతుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫాలీ ఫినాల్స్ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇవి యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ కరుగుతుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. దీంతో హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గుతుంది. క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గ్రీన్ టీలోని పోషకాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. గ్రీన్ టీ తాగడం వల్ల డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. గ్రీన్‌టీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఇన్సులిన్ ఉత్పత్తిని స్థిరంగా ఉంచుతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల వేగంగా, సులభంగా బరువు తగ్గొచ్చు. గ్రీన్‌టీలోని కెటాచిన్లు చెడు కొవ్వును కరిగిస్తాయి. గ్రీన్ టీ తాగితే కేలరీలు వేగంగా బర్న్ అవుతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల బీపీ కంట్రోల్ అవుతుంది. గ్రీన్ టీ తాగితే రక్తప్రసరణ బాగా అవుతుంది. దీంతో బీపీ అదుపులోకి వస్తుంది.

## రాత్రిపూట మెంతులను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తాగితే...

మెంతుల వల్ల చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని అనేక రకాల ఆహార పదార్థాలు, పచ్చళ్లలోనే కాకుండా కేశాల అభివృద్ధికి, సౌందర్యలేపనంగా కూడా దీనిని ఉపయోగిస్తుంటారు. చుండ్రు, జుట్టు రాలడం లాంటి సమస్యలను మెంతులు నివారిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో రాత్రంతా నీటిలో నానబెట్టిన మెంతి గింజలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మెంతి గింజల నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. మెంతి గింజల నీరు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో బాగా పనిచేస్తుంది. మెంతి గింజల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్రాణాంతక గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు మెంతి గింజల నీటిని తీసుకోవడం ద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. విటమిన్లు, ఖని, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే నానబెట్టిన మెంతులు తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతి నీటిని తీసుకోవడం వల్ల బొడ్డు కొవ్వు తగ్గుతుంది. బరువును సులభంగా నియంత్రించడంలో సహాయపడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యానికి నానబెట్టిన మెంతులను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. మెంతి నీరు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. మెంతి నీళ్లు తాగడం వల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. అలాగే, ఇది అజీర్ణం, ఉబ్బరం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తుంది. దీని కారణంగా చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగకుండా. అందువల్ల, మెంతి నీరు మధుమేహాన్ని నియంత్రించడంలో, నివారించడంలో కూడా సహాయపడుతుంది. మెంతి నీరు ఋతుస్రావం సమయంలో వచ్చే నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. క్రమరహిత ఋతుస్రావ సమస్యను తొలగిస్తుంది. అలాగే, మెంతి నీరు ఋతుస్రావం సమయంలో ఉబ్బరాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. జుట్టు రాలడం, పొడి చర్మానికి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తుంది.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేశ్
తెలుగు దిన పత్రిక



# ఫైనల్లో సబలెంక, గాఫ్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ అరిన సబలెంక (బెలారస్), రెండో సీడ్ కొకొ గాఫ్ (అమెరికా) ఫైనల్‌కు చేరుకున్నారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీ ఫైనల్లో సబలెంక 76, 46, 60తో డిఫెండిరగ్ ఛాంపియన్, ఐదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్)ను ఓడిరచింది. తొ లి రెండు సెట్లలో పోరాటం ఆసక్తిగా సాగింది. ఆరంభ సెట్‌లో ఇటు సబలెంక అటు స్వియాటెక్ సర్వం ఒడ్డి పోరాడారు. ప్రతి పాయింట్ కోసం ఇద్దరు తీవ్రంగా శ్రమించారు. దీంతో పోరులో ఉత్కంఠ తప్పలేదు. సబలెంక, ఇగా తమ మార్క్ షాట్లతో ముందుకు సాగారు. ఎవరి సర్వీస్‌ను వారు కాపాడుకుంటూ ముందుకు సాగారు. వీరి ఆట అభిమానులను కనువిందు చేసింది. ఆసక్తికరంగా సాగిన సెట్ టైబ్రేకర్ వరకు వెళ్లింది. ఇందులో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన సబలెంక సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో కూడా హోరాహోరీ పోరు సాగింది. ఈసారి కూడా ఇద్దరు ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. కానీ ఈసారి స్వియాటెక్ పైచేయి సాధించింది. తన మార్క్ ఆటతో అలరించిన ఇగా ప్రత్యర్థి సబలెంక జోరుకు బ్రేక్ వేసింది. ఇదే క్రమంలో సెట్‌ను గెలిచి స్కోరును 11తో సమం చేసింది. కానీ ఫలితాన్ని తేల్చే మూడో, చివరి సెట్‌లో సబలెంక ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. దూకుడైన ఆటతో ఇగాను హడలెత్తించింది. శివమెత్తినట్టు ఆడిన సబలెంక ప్రత్యర్థిక ఒక్క గేమ్ కూడా గెలిచే అవకాశం ఇవ్వలేదు. అలవోకగా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. మరో సెమీ ఫైనల్లో గాఫ్ విజయం సాధించింది. ఫ్రాన్స్ క్రీడాకారిణి లూయిస్ బైసన్‌తో జరిగిన పోరులో గాఫ్ 61, 62తో జయకేతనం ఎగుర వేసింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన గాఫ్ అలవోక విజయాన్ని అందుకుంది.



# ఆర్సీబీకి షాకుల మీద షాకులు..


## తొక్కిసలాట కేసులో విరాట్ కోహ్లీ ఫ్రెండ్ అరెస్ట్..

11 మందిని బలి తీసుకున్న ఆర్సీబీ విజయోత్సవ సంబరాల వ్యవహారం కర్నాటక ప్రభుత్వాన్ని షేక్ చేస్తోంది. నిన్న బెంగళూరు సీపీతోపాటు మొత్తం ముగ్గురు సీనియర్ అధికారులపై వేటు వేసిన ప్రభుత్వం, ఎవ్వరినీ వదిలేది లేదని అంటోంది. అటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతినిధిని కూడా. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీకి ఇబ్బందులు మొదలయ్యాయి. ఈ కేసులో ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలే అరెస్ట్ అయ్యారు. విక్టరీ పరేడ్‌కు సంబంధించి నిఖిల్ అనధికారికంగా ప్రమోషన్స్ చేశారని, అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించారని పోలీసులు ఆరోపిస్తున్నారు. ముంబైకి వెళుతుండగా బెంగళూరు కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్‌లో నిఖిల్‌ను కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిఖిల్‌తో పాటు ఐసీA సిబ్బంది సునీల్ మాథ్యూ, కిరణ్, మరో వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. కబ్బన్‌పార్క్ పోలీస్ స్టేషన్‌లో నలుగురిపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అటు ఆర్సీబీ విజయోత్సవ వేడుక నిర్వాహకులు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ శంకర్, ట్రెజరర్ జైరామ్ పరారీలో ఉండగా.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, ఆర్‌సీబీ విజయోత్సవ పరేడ్‌లో జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆర్సీబీ ప్రమోషనల్ బ్రాండిరగ్‌లో నిఖిల్ కీలక పాత్ర వ్యవహరిస్తున్నాడు. నివేదికల ప్రకారం.. 2008 నుంచి నిఖిల్ ఆర్సీబీతో ఉన్నాడు. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ అనుష్క శర్మతో పాటు కనిపించిన ఓ మహిళ మీకు గుర్తుందా.? ఆమె మరెవరో కాదు.. నిఖిల్ సొసాలే భార్య మాళవిక నాయక్. నిఖిల్‌లాగే.. ఆమె వ్యాపార అభివృద్ధిలో పాత్ర పోషించడమే కాకుండా.. వ్యాపార భాగస్వామిగా కీ రోల్‌లో ఉన్నారు. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ, నిఖిల్, మాళవికల మధ్య సన్నిహిత సంబంధం ఉంది. బెంగళూరు తొక్కిసలాట కేసు విషయంలో ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య సీరియస్‌గా ఉన్నారు. దీనికి బాధ్యులైనవారు ఎవరైనా విడిచిపెట్టేది లేదని క్లారిటీ ఇచ్చారు. అందులో భాగంగానే ఆయన స్టేట్ పోలీస్ కమిషనర్ సహా పలువురు అధికారులను సస్పెండ్ చేశారు. అలాగే కర్ణాటక ఐపీఎస్ అధికారి సీమంత్ కుమార్ సింగ్‌ను బెంగళూరు కొత్త పోలీస్ కమిషనర్‌గా నియమించారు.

# ఇంగ్లండ్ సిరీస్ సవాల్ వంటిదే..




ఇంగ్లండ్‌తో జ రిగే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ తమకు సవాల్ వంటిదేనని టీమిండి యా కెప్టెన్ శుభ్‌మన్ గి ల్ పేర్కొన్నాడు. ఇంగ్లం డ్ పర్యటనకు బయలుదేరి వెళ్లేముందు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన కోచ్ గౌతం గంభీర్‌తో కలిసి గిల్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా త న వ్యూహాల గురించి వెల్లడిరచాడు. ఇంగ్లండ్ వంటి బలమైన జట్టును వారి సొంత గడ్డపై ఎదుర్కొవడం అనుకున్నంత తేలి కేం కాదన్నాడు. ఇది కెప్టెన్‌గా తనకు తొలి టెస్టు సిరీస్ కావడంతో కాస్త ఒత్తిడి ఉండడం సహాజమేనన్నాడు. భారత్ వంటి జట్టుకు సారథ్యం వహించడం చాలా కష్టంతో కూడుకున్న అంశమన్నాడు. అయితే తనపై ఎంతో నమ్మకంతో అప్పగించి న సారథ్య బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు సర్వం ఒడ్డుతానని స్పష్టం చేశాడు. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్, షమిలు లేకుండా సిరీస్‌లో బరిలో కి దిగుతున్నామని, ఇది అత్యంత క్లిష్టమైన అంశమన్నాడు. ఇ క జట్టును ఏకతాటిపై తెచ్చి ముందుకు సాగుతానన్నాడు. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా ప్రతి క్రికెటర్‌తో స్నే హంగా ఉంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటానన్నా డు. ఆటగాళ్లు ఎలాంటిఒత్తిడి లేకుండా ఆడేందుకు పూర్తి స్వే చ్ఛ ఇస్తానని తెలిపాడు. కోచ్ గౌతం గంభీర్ మాట్లాడుతూ క రుణ్ నాయర్ వంటి ఆటగాడు జట్టులో చేరడం ఆనందంగా ఉందన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన నా యర్ ఇంగ్లండ్ గడ్డపై కూడా మెరుపులు మెరిపిస్తాడనే నమ్మకం తనకుందన్నాడు. ఇక శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదంటే దానికి అతని ఫామే కారణమన్నాడు. ఫామ్‌లో ఉన్న ఆ టగాళ్లకు జట్టులో చోటు ఎప్పుడూ ఉంటుందన్నాడు. అయ్యర్ విషయంలో తన పాత్ర ఏమీ లేదని గంభీర్ వివరించాడు.



# ఎప్పటికీ రుణపడి ఉంటా..

యంగ్ బ్యూటీ నభా నటేష్ ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. ఇందులో నిఖిల్ ‘స్వయంభు’ తో పాటు, మరో ప్రతిష్ఠాత్మక చిత్రం నాగబంధంలో ఆమె నటిస్తుంది. ఈ రెండు చిత్రాలు పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతుండటంతో.. ఈ మూవీస్‌తో నభా కెరీర్ కూడా ఓ మలుపు తిరుగుతుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఇక వీటితో పాటు మరో రెండు మూడు సినిమాలు కూడా లైన్‌లో పెట్టంది నభా. ఇదిలా ఉంటే.. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలకు, ప్రకృతికి ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా తన ఇన్‌స్టా వేదికగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది ఈ హీరోయిన్. ‘ఈ రోజు (శుక్రవారం) నేను ఒక చెట్టును కౌగిలించుకున్నాను.. ఆ చెట్టు కూడా నన్ను తిరిగి కౌగిలించుకున్నట్లు అనిపించింది. అలాగే.. నిజంగా ఈ భూవీ నాకు నిశ్శబ్దంగా అనుమతి ఇస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ అందమైన ప్రపంచాన్ని ఆస్వాదించడానికి మనం కేవలం అతిథులం. ప్రకృతి మనకు అనేక అద్భుత అనుభవాలను అందిస్తోంది. ఈ పర్యావరణాన్ని, ప్రకృతిని అనుభవించడమే మన హక్కు. ఈ సంతోషాన్ని, అనుభూతిని అందించిన నేచర్‌కు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను’

# సింగిల్ షెడ్యూల్లో స్టార్ హీరో సినిమా?



ఈ రోజుల్లో చిన్న సినిమాలకు సైతం వర్కింగ్ డేస్ పెరిగిపోతున్నాయి. ఇక కొంచెం స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా అంటే చాలు.. నెలలు నెలలు తీస్తూ పోతారు. పెద్ద సినిమా సంగతైతే చెప్పాల్సిన పని లేదు. సంవత్సరాలు గడిచిపోతాయి. తీరా చూస్తే అంత గొప్ప ఔట్ పుట్ ఏమీ కనిపించదు. సినిమాను వేగంగా పూర్తి చేస్తే బడ్జెట్లు ఎలా నియంత్రణలో ఉంటాయి, సినిమా క్లిక్ అయితే ఎంత మంచి లాభాలు వస్తాయన్నది ‘సంక్రాంతికి వస్తున్నాం’ లాంటి చిత్రాలు ఉదాహరణ. ఇప్పుడు రవితేజ కొత్త చిత్రానికి ఇదే సూత్రాన్ని పాటించబోతున్నట్లు సమాచారం. నేను శైలజ, చిత్రలహరి లాంటి హిట్ మూవీస్ తీసి.. మధ్యలో కొంచెం డౌన్ అయిన కిషోర్ తిరుమల ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నాడు. ఏ హడావుడి లేకుండా ఉన్నట్లుండి ఈ చిత్రాన్ని ప్రకటించారు. నేరుగా సంక్రాంతి రిలీజ్ అని పోస్టర్ మీద వేసేశారు కూడా. అనౌన్స్ చేసిన ఏడు నెలల్లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ నెల 12న రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కాబోతోంది. ఈ సినిమాను ఒకప్పటి స్టయిల్లో సింగిల్ షెడ్యూల్లో పూర్తి చేయడానికి చిత్ర బృందం పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగుతోందట. జులై నెల చివరికల్లా టాకీ పార్ట్ మొత్తం పూర్తి చేసేలా టైట్ షెడ్యూల్స్ మధ్య పని చేయబోతున్నారు. స్క్రిప్ట్ పకడ్బందీగా రెడీ కావడం.. షూటింగ్ షెడ్యూళ్లు కూడా పక్కాగా ప్లాన్ చేయడంతో అనుకున్నట్లే షూట్ పూర్తి చేస్తామని చిత్ర బృందం ధీమాగా ఉంది. రవితేజ ఈ సినిమా కోసం బల్క్ డేట్లు ఇచ్చేశాడట.




Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in